RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 151 గురువారం మార్చి 27 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# ఎంత పటిష్టమైన రిజిస్ట్రేషన్ శాఖని అంగట్లో ప్యాకేజ్ లో అమ్ముతున్న ఖమ్మం జిల్లా సబ్ రిజిస్టార్...?

**- అక్రమ వసూళ్ళకి అడ్డగా మారిన ఖమ్మం జిల్లా సబ్ రిజిస్టార్ వారి కార్యాలయం?**

**- కాసుల కోసమే రాబందుల్ల ఎదురుచూస్తున్న సిబ్బంది**

**-కార్యాలయం మాటున దుకాణాలు కలుసొస్తున్న ఆన్ లైన్ లొసుగులు**

**-వివాదం ఉంటే ఓ రేటు... లేకుంటే మరో రేటు**

**- ఖమ్మం సబ్ రిజిస్టార్ కార్యాలయం కేంద్రంగా నిలువు దోపిడీ**

**-సబ్ రిజిస్టార్ పెట్టుకున్న సొంత రూల్స్ తెలవక నేరుగా పేపర్స్ తీసుకొని వెళితే మరి తప్పవు తిప్పలు ?**

**- భారీగా చేతి వాటం చూపిస్తున్న కార్యాలయ సిబ్బంది**

**- తూతూ మంత్రంగా జిల్లా అధికారుల పర్యవేక్షణ**




స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం మార్చి 27 ( మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ):అక్రమ వసూళ్ళకి అడ్డగా మారిన ఖమ్మం జిల్లా సబ్ రిజిస్టార్ వారి కార్యాలయం అక్రమవసూళ్ళే ధ్యేయంగా పనిచేస్తున్న సబ్ రిజిస్టార్ కాసుల కోసమే రాబందుల్ల ఎదురుచూస్తున్న సిబ్బంది కార్యాలయం మాటున దుకాణాలు కలుసొస్తున్న ఆన్ లైన్ లొసుగులు వివాదం ఉంటే ఓ రేటు. లేకుంటే మరో రేటు ఖమ్మం సబ్ రిజిస్టార్ కార్యాలయం కేంద్రంగా నిలువు దోపిడీ స బ్ రిజిస్టార్ పెట్టుకున్న సొంత రూల్స్ తెలవక నేరుగా పేపర్స్ తీసుకొని వెళితే మరి తప్పవు తిప్పలు భారీగా చేతివాటం చూపిస్తున్న కార్యాలయ సిబ్బంది తుతూ మంత్రంగా జిల్లా అధికారుల పర్యవేక్షణ "అత్యంత పటిష్టమైన స్థిరాస్తి భద్రత కోసం ఏర్పాటు చేయబడిన విధానం రిజిస్ట్రేషన్ విధానం. ఈ రిజిస్ట్రేషన్ విధానంలో ఓ వ్యక్తి తనకంటూ సొంత అస్తిని ప్రభుత్వ రాజముద్రతో సగర్వంగా తనదంటూ చెప్పుకునేందుకు అన్ని విధాల ఇబ్బందులా చదువులేని వారు వస్తే చాలు, పులి తలలో జింక మెడ పెట్టినట్టే ఇది లేదు అది లేదు అంటూ వసూళ్లు ముడుపులు చెల్లించినట్లయితే.. ఒకలాగా లేని చో మరోలాగా అది ఏమి తెలవని అభాగ్యులు వారు చెప్పే ప్రాసెస్ తెలవదు అంటు మబ్బుగా చూసి అయ్యా మీరు ఏం అయినా చేయండి అన్నది మొదలు ప్రభుత్వానికి సంబందిచి పలు పన్నులు చెల్లించినప్పటికీ డాక్యుమెంట్ చార్జెస్ అని అది తక్కువ అయింది ఇది తక్కువ అయింది అని ముచ్చెమటలు పెట్టిస్తు నిస్సహాయతలో వున్న ఆ బాధితులు తప్పక కార్యాలయ సిబ్బందికి సైతం ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితి. అదే ఎవరైనా వెంచర్ యజమాని వస్తే మాత్రం గంటలు గంటలుగా కూర్చో పెట్టుకొని పనులు చక చక చేసి తనదేనంటూ చేసి పంపుతారు









రాజ్యాంగంలో అందరూ సమానులే అని మరి ఇంకెప్పుడు గుర్తుంచుతారో అని పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత రిజిస్టార్ పై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు అతి త్వరలో మీ ముందుకు 2 ఎపిసోడ్ మన (ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక)